TEL: T/TG/ 2024/0814

మన తెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 60 | మంగళవారం 15-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

ఇక జమ్మూ కశ్మీర్‌కు సంపూర్ణ స్వేచ్ఛ!

◆ ఆరేండ్ల తర్వాత రాష్ట్రపతి పాలన ఎత్తివేత ◆ కేంద్ర పాలిత ప్రాంతంలో కొత్త సర్కారు
◆ రాష్ట్రపతి పాలన తొలగిస్తూ కేంద్రం గెజిట్ విడుదల ◆ సంతకం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

కశ్మీర్: కేంద్ర పాలిత ప్రాంతం జమ్ము కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమయింది. ఆరేండ్ల తర్వాత రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. దీనిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతకం చేశారు. అది వెంటనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. పదేండ్ల తర్వాత జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా ఆయన లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పాలనను ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

%కాగా, జమ్ముకశ్మీర్‌లో 2018లో బీజేపీ, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ కూటమి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో శాసన సభను రద్దు చేసి, ఆరు నెలలపాటు గవర్నర్ పాలన విధించారు. అది ముగియడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధించింది. 2019లో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ సమయంలో అక్కడ జరిగిన పరిణామాల, భద్రతాపరమైన కారణాలవల్ల 2019 సార్వత్రిక ఎన్నికలతో పాటు అక్కడ పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం వెనకడుగు వేసింది. దీంతో 2019 అక్టోబర్ 31న రాష్ట్రపాతి పాలనను పొడిగిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అది ఇప్పటి వరకు కొనసాగుతున్నది. కాగా, 90 స్థానాలున్న జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీలో ఎన్‌సీ- కాంగ్రెస్ కూటమికి 54 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నది. బీజేపీ 29 స్థానాల్లో విజయం సాధించింది.ఇటీవలే ఎన్నికలు జరుపుకున్న కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేసింది. ఈ మేరకు

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదివారం పొద్దుపోయాక అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు అయిందని, తద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని గెజిట్ నోటిఫికేషన్‌లో కేంద్ర హోంశాఖ పేర్కొంది. అక్టోబర్ 31, 2019న జారీ చేసిన మునుపటి ఆర్డర్‌ను ఉపసంహరించుకుంటున్నట్టు వెల్లడించింది. తాజా ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని వివరించింది. ఈ మేరకు విడుదల చేసిన గెజిట్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు.

జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2019లోని సెక్షన్ 54 ప్రకారం ముఖ్యమంత్రి నియామకానికి ముందు అక్టోబర్ 31, 2019 నాటి రాష్ట్ర పాలనకు సంబంధించిన ఉత్తర్వులను రద్దు చేశామని గెజిట్ ఉత్వర్వులో ప్రభుత్వం పేర్కొంది. కాగా ఆగస్టు 5, 2019న ఆర్టికల్ 370 రద్దుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగిన విషయం తెలిసిందే.

మెసేజ్ ల ద్వారా ప్రజలను అలర్ట్ చేయండి: చంద్రబాబు



-ఏపీలో పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు

-మంత్రులు, జిల్లా కలెక్టర్లతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

-కాలువలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన

ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గురువారం వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో వర్షాలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కాలువలు, చెరువులు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువు కట్టలు, కాలువల కట్టలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. కాలువలు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. వర్షాలపై ప్రజల మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపుతూ అలర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని... ప్రజల నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించాలని అన్నారు.మరోవైపు... ఉమ్మడి అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని

మిగతా 2లో

తెలంగాణ గ్రూప్ 1 పై హైకోర్టు తీర్పు నేడు

-హైకోర్టులో ముగిసిన విచారణ

-రేపు తీర్పు ఇస్తామని ప్రకటన

-ప్రిలిమ్స్ రద్దు చేయాలని, ఎస్టీ రిజర్వేషన్ పెంపుచెల్లదంటూ కోర్టులో పిటిషన్

-దీనిపై సుదీర్ఘంగా కొనసాగిన వాదనలు తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు



హైదరాబాద్ : గ్రూప్-1పై రేపు హైకోర్టు రిజర్వు చేసిన తీర్పును వెల్లడించనుంది. రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు తీర్పు ఇవ్వనుంది. కాగా, గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దుచేయాలని, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు చెల్లదని, తప్పుడు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పలు పిటిషన్‌లపై విచారణ జరిగింది. దీనిపై టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్‌లు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా పిటిషన్‌లు దాఖలు చేశారని తెలిపారు.నిపుణులు పరిశీలించిన తర్వాతే ఫలితాలు, కీ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. 3 లక్షల మందికి లేని అభ్యంతరం ఒకరిద్దరికి ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న వారిని అయోమయానికి గురిచేయకూడదని పేర్కొన్నారు. త్వరలో మెయిన్స్ జరగనున్న నేపథ్యంలో ఈ దశలో జోక్యం చేసుకోరాదని తెలిపారు. ఒక పుస్తకాన్ని ప్రామాణికంగా తీసుకుని ప్రశ్నలు తప్పని పిటిషనర్లు పేర్కొనడం సరికాదని చెప్పారు. వారికి అర్థంకాకపోతే ప్రశ్నే తప్పు అని నిర్ధారణకు రాకూడదని వాదించారు.. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు రేపు తుదితీర్పు ఇస్తామని వెల్లడించింది.

ఒక్క మెస్సేజ్ తో సమస్యలు పరిష్కరిస్తా

దివ్యాంగులకు మంత్రి సీతక్క భరోసా

హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఏర్పాటు చేసింది. దివ్యాంగులు ఆఫీసర్లు చుట్టూ తిరిగే పనిలేకుండా నేరుగా జాబ్ పోర్టల్ లో అప్లై

మిగతా 2లో

సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోట- కెటిఆర్

హైదరాబాద్: మౌలాలిలో ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్ ప్రార్థించారు. హక్కుల ఉద్యమకారుడు ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం బాధాకరం అని కేటీఆర్ పేర్కొన్నారు. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ

మిగతా 2లో

సాయిబాబా వేదనకు సమాధానం చెప్పేదెవరు?

-బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు

నివాళులు అర్పించిన నేత

హైదరాబాద్ : సుధీర్ఘ కాలం జైలు జీవితం గడిపి, నిర్దోషిగా బయటకు వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రొఫెసర్ సాయిబాబా మరణించడం బాధకరమని, సాయిబాబా వేదనకు సమాధానం ఎవరు చెబుతారని బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మౌలాలి లోని సాయిబాబా నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి హరీశ్‌రావు నివాళులు అర్పించారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.కుటుంబ సభ్యులు పడిన

మిగతా 2లో

విలేఖరులంటే విలువ లేదా...?

-ఎలాంటి అర్హత లేని వారు కూడా విలేఖరిగా చలామణి

-2,3 వందలు తీసుకొని వార్తలు రాస్తున్న కొంతమంది పనికిమాలిన సన్నాసులు

-ద్విచక్ర వాహనంపై ప్రెస్ అని రాసుకున్నంత మాత్రాన విలేఖరి కాదు

-నిజాలను నిర్భయంగా రాసే వారే నిఖసైనా విలేఖరులు

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 13 : విలేఖరులు విలువలు కోల్పోతున్నారా అంటే అవుననే చెప్పుకోవాలి... ఎందుకంటే ఎలాంటి అర్హత లేని వారు కూడా 2 వేలు 3 వేలు పెట్టి ఐడి కార్డులను కొనుక్కొని తమ ద్విచక్ర వాహనంపై ప్రెస్ అని రాసుకొని తిరుగుతూ..నిజాలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టుల విలువలను తీస్తున్నారు. పండ్లు అమ్ముకునే వారి నుండి చాయి హోటల్ నడిపే వాళ్ళు కూడా జర్నలిస్టులుగా చలామణి అవడం నిజంగా ఇది జర్నలిస్టుల విలువలను తియ్యడమే అవుతుంది. వార్త ఏలా రాయలో తెలియదు కాని ఎవరో రాసిన వార్తను కాపీ కొట్టి తమ

పేపర్ లో వేసుకొని మేము కూడా విలేఖరులమే అంటూ చలామణి అవడం సిగ్గుచేటు.. ఒక్కప్పుడు విలేఖరి వస్తున్నాడు అంటే అప్పుడు వారు ఇచ్చే విలువలు చాలా బాగుండేవి.. కానీ ఇప్పుడు విలేఖరి వస్తున్నాడు అంటే ప్రతి ఒక్కరు విలేఖరే అంటూ కామెంట్ చేస్తున్నారు. ఎలాంటి అర్హత లేని వారు కూడా ఐడి కార్డులను కొనుక్కొని విలేఖరినంటూ చలామణి అవుతూ... స్థానిక అధికారులతో సన్నిహితం పెచ్చుకొని సెటిల్ మెంట్ లు , భూకబ్జాలకు పాల్పడుతూ...జర్నలిస్టుల విలువలను తీస్తున్నారు. ఇప్పుడైతే ఏకంగా పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఐడి కార్డులను తీసుకొని మేము కూడా విలేఖరులమే అంటూ తమ పార్టీకి సంబంధించిన వార్తలను మరొక్కరితో రాయిస్తూ పేపర్ కటింగ్ లను వాట్సాప్ గ్రూప్ లలో పెడుతూ భజన చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా వార్తల కవరేజ్ కోసం అంటూ వెళుతూ..బాధితుల వీడియోలను తీస్తూ వారి వద్ద నుండి 200 లేదా 300 వందల రూపాయలను తీసుకొని కొంతమంది పనికిమాలిన సన్నాసులు వార్తలు రాస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఇలా ఎవడు పడితే వాడు ఐడి కార్డులను కొనుక్కొని విలేఖరుల మంటూ చలామణి అవుతూ...నిజాలను నిర్భయంగా రాస్తున్న విలేఖరుల పరువును తీస్తున్నారు. ఇప్పటికైనా జర్నలిస్టుల విలువలను కాపాడి.. కాపీ పేస్ట్ గాళ్లను తరిమికొట్టాలని పట్టణ ప్రజలు, మేధావులు, సీనియర్ జర్నలిస్టులు కోరుతున్నారు.

ఒక్క మెస్సేజ్ తో సమస్యలు పరిష్కరిస్తా

చేసుకుంటే చాలని, వారి అర్హతను బట్టి ఉద్యోగం ఉంటుందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. సచివాలయంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఆవిష్కరించారు. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్ లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువ అన్నారు. ఇతర వర్గాల వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదుర్కొవలసి ఉంటుందన్నారు. శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకి ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని తెలిపారు.ఇక దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్లైన్ జాబ్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అందుకోసమే పోర్టల్ లో అందుబాటులోకి తెచ్చామన్నారు. సంక్షేమ నిధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామన్నారు. ప్రైవేట్ జాబ్ లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామన్నారు. డిసబిలిటీని దృష్టిలో పెట్టుకొని వారిని ముందుకు తీసుకురావడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమము, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు ఆఫీసర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే..మీ సమస్యలను షేర్ చేయొచ్చని తెలిపారు. మెసేజ్ పాస్ చేస్తే చాలు సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. చాల కాలంగా పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామన్నారు. అవకాశాలను బట్టి ఏ రంగం మీద మక్కువగా ఉంటే ఆ రంగంలోకి వెళ్ళండి.. పని చేయండి అన్నారు. దివ్యాంగులు స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని తెలిపారు. వారి శక్తిని బట్టి ఉపాధి అవకాశాలు కలిపిస్తామన్నారు.

అనంతరం మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ను మంత్రి సీతక్క అందించారు. ఇక సుహాసిని –హెల్ప్ లైన్ అడ్మినిస్ట్రేటర్ , ఎం లక్ష్మి –ఐ టి సూపర్వైజర్ , కాల్ ఆపరేటర్లుగా మామిడి లావణ్య , కే లలిత, పార్వతమ్మ , మేడిశ్రీకాంత్, కొన్దోజు నాగలక్ష్మి, ఎం. రజిత, సిహెచ్ సుమిత్ర, అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్నారు.

చంద్రబాబు అపార అనుభవం మాకు బలం పరిపాలనలో ఆయనే స్ఫూర్తి:పవన్ కల్యాణ్

కృష్ణా : ప్రజా ప్రతినిధులుగా ఉన్నంత కాలం పరిపాలన, రాజకీయాలను వేర్వేరుగా చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో బలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు మనకు అవసరమని%ొ% చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వినియోగించుకోవాలని, లేకపోతే తప్పు చేసినట్టే అవుతుందని పవన్ స్పష్టంచేశారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని అన్నారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని మరోసారి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం ప్రారంభించారు. పల్లెల్లో వెలుగులు నింపాలని, సంక్రాంతికి కొత్త కళ సంతరించుకుని అంతా సంతోషంగా ఉండాలని స్పష్టంచేశారు.%ఉపాధి హామీ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులు, 8 లక్షల కుటుంబాలకు వందరోజుల ఉపాధి హామీ పని దినాలు, 3 వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, 25 వేల గోకులాల నిర్మాణం, 10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ కందకాలు తవ్వకం పనుల ప్రారంభ శిలాఫలకాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ ఆవిష్కరించారు. కంకిపాడు పంచాయతీలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 95.15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 11 అంతర్గత సిమెంటు రహదారులు రెండు మినీ గోకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పునాదిపాడు గ్రామపంచాయతీలో రూ. 52 లక్షల అంచనా వ్యయంతో రెండు అంతర్గత రహదారుల నిర్మాణానికి, పునాదిపాడు గ్రామంలో రూ. 54 లక్షల అంచనా వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని ఈ సందర్భంగా పవన్ అన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఎప్పుడైనా ప్రజా సమస్యలను పరిష్కరించారా అని ప్రశ్నించారు. "వైసీపీ హయాంలో151 మంది ఎమ్మెల్యేలు ఉండేవారు. వారెప్పుడైనా ప్రజల సమస్యలపై ఇలా స్పందించారా? ఎంతసేపు వారి నోటి వెంట బూతులు, తిట్లు తప్ప, ప్రజల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదు"అని పవన్ విమర్శించారు.

సమష్టి కృషితోనే సత్ఫలితాలు.."ప్రతి గ్రామంలో పనుల పురోగతి, నిధులు చెల్లింపుపై డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేశాం. మేము పారదర్శకంగా ఉన్నప్పటికీ.. అధికారులు కూడా బాగా పని చేయాలి. ఓ ఐఎఫ్ఎస్ అధికారి నా పేరు చెప్పి డబ్బులు అడగినట్లు తెలిసింది. నా దృష్టికి రాగానే విచారణ చేసి, అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాం. అవినీతి అధికారులు మాకు వద్దు. ఎవరు లంచం పేరుతో ఇబ్బంది పెట్టినా మా దృష్టికి తీసుకురండి. మేము ప్రజలకు సేవ చేయడానికే వచ్చాం.. అభివృద్ధి చేయడం మా బాధ్యత. కంకిపాడులో కూడా డిస్ ప్లే బోర్డులు ఉంటాయి. ప్రజలందరు వివరాలు తెలుసుకోవచ్చు. దేశ చరిత్రలో గ్రామ సభలు, అభివృద్ధి పనులు ఒకేసారి జరగడం ఏపీలోనే చూస్తున్నాం. అన్ని గ్రామ పంచాయతీ వారోత్సవాలలో పనులు ఇవాళ ప్రారంభం అయ్యాయి. పనులు పూర్తి కావాలంటే.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

పరిపాలన ఎలా చేయాలనే అంశంలో నాకు సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తి. క్యాబినెట్ సమావేశాల్లో చంద్రబాబు బలంగా మాట్లాడతారు. అధికారులు లేవనెత్తే సందేహాలకు కూడా బాబు చెప్పే సమాధానాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. పంచాయతీరాజ్ శాఖలో 30 వేల పనులు చేయాలంటే ఎన్నో శాఖల సహకారం, సమన్వయం తప్పని సరి. ప్రభుత్వాన్ని నడిపే వ్యక్తులకు చిత్తశుద్ధి ఉంటేనే ప్రజలకు మంచి జరుగుతుంది. అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకున్నందుకు అభినందనలు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైనది. ఏటా రూ.10వేల కోట్ల నిధులు జాతీయ ఉపాధి హామీ పథకం కింద వస్తాయి. మీ ప్రాంత ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఎలా పని చేస్తారో మీ అందరికీ తెలుసు. కంకిపాడు నుంచి రొయ్యూరు వరకు ఉన్న రోడ్డును సుందరీకరించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎదురుమొండి నుంచి గొల్లమంద వరకు బ్రహ్మయ్యగారి లంక గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉందని చెప్పారు. కలెక్టర్ బాలాజీ సహా ఎమ్మెల్యేలు ఈ సమస్యను నా దృష్టికి తీసుకు వచ్చారు. లంక గ్రామాలలో ఉన్న కనెక్టివిటీ రోడ్లు వేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా" అని పవన్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలే అజెండాగా ఎమ్మెల్యేలు పని చేస్తున్నారు. ఊరి అభివృద్ధి కోసం జరుపుకుంటున్న పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి చూస్తాం. వంద రోజుల ఉపాధి హామీ పథకంతో ఆర్థికంగా ఎదగాలి. ఆగస్టు 23న ఆమోదించిన అన్ని పనులకు కలెక్టర్లు అనుమతులు ఇచ్చారు. ఇవాళ పండుగ వాతావరణంలో భూమి పూజ చేసుకున్నాం. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేసి, మరోసారి పల్లెల్లో పడుగ చేసుకుందాం" అని పవన్ చెప్పారు.

ప్రధాని మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. "ప్రధాని మోదీతో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలా అని తరచూ వెళ్లి కలవలేను. కోనసీమలో రైల్వే కూత వినిపించాలని ప్రజల కోరిక. బాపట్ల, మచిలీపట్నం, కోనసీమ ప్రాంతాల సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్తా. నేను మాట ఇస్తే నిలబడే వ్యక్తిని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కొన్ని సమస్యలు చెప్పారు. అందరిలా చేసేద్దాం అని మాటలు చెప్పను. అందుకే అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం వెతుకుతాను. అన్నారు. ఓజి ఓజి అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నారు. నాకు చాలా కాలం ఓజి అంటే మోదీ అని వినిపించేది. ఆ తరువాత ఓజి అని అర్థం అయ్యిందని చమత్కరించారు.

సాయిబాబా వేదనకు సమాధానం చెప్పేదెవరు?

దశాబ్ద కాలం పాటు ఆయనతోపాటు, ఆయన కుటుంబ సభ్యులు పడిన వేదన వర్ణనాతీతం అని హరీశ్‌రావు అన్నారు. ప్రొఫెసర్ గా పని చేస్తూ, ఆ హోదాలోనే ప్రాణాలు వదలాలని అనుకున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఉద్యోగం కూడా కోల్పోయారని, వంద మందికి శిక్ష పడినా ఒక నిర్దోషికి శిక్ష పడవద్దు అనేది మన న్యాయ సూత్రమని, ఇది సాయిబాబా విషయంలో వర్తిస్తుందన్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్నారని, అలాంటి వ్యక్తి పట్ల అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా నిర్దోషిగా బయటకు వచ్చి స్వేచ్ఛా వాయువులు పీల్చే సమయంలో ఇలా జరగడంపై దురదృష్టమన్నారు. తన శరీరాన్ని కూడా గాంధీ ఆసుపత్రికి డొనేట్ చేసిన సాయిబాబా ఆదర్శంగా నిలిచారన్నారు.

%గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పించారు. సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతివ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం అక్కడే 10 నిమిషాలు పాటు అంబులెన్స్ ను అక్కడే నిలిపారు.. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు.పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు.

సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ద

రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు.

కాగా, నేటి మధ్యాహ్నం ఆయనకు కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. దివంగత సాయిబాబా అంతిమ కోరిక ప్రకారం ఆయన పార్థివ దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించనున్నారు..ఇప్పటికే ఆయన నేత్రాలను ఐ బ్యాంక్ కు దానం చేశారు.

అక్టోబర్ 17న హర్యానా కొత్త సీఎం ప్రమాణస్వీకారం..



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించింది. అక్టోబరు 16న జరిగే శాసనసభా పక్ష సమావేశంలో ముఖ్యమంత్రిని ఎన్నుకుని , 17న ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 17వ తేదీని ముహూర్తంగా ఎంచుకోడానికి ఓ ప్రత్యేక కారణం ఉంది. అందులో బీజేపీ రాజకీయ వ్యూహం కూడా దాగుంది.

రామాయణ ఇతిహాసాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి ఈసారి అక్టోబర్ 17న వచ్చింది. అలాంటి పర్వదినాన కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వాల్మీకి సమాజానికి ఓ సందేశం ఇవ్వాలని చూస్తోంది. వాల్మీకి 'బోయ' కులానికి చెందినవాడని అందరికీ తెలుసు. వాల్మీకి బోయలు తెలుగు రాష్ట్రాల్లో ఓబీసీ జాబితాలో ఉండగా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ (%ూ%) జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో షెడ్యూల్డ్ కులాల (%ూజ%) జాబితాలో ఉండగా, ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా ఎస్సీలుగానే పరిగణిస్తున్నారు. వాల్మీకి జయంతిని ఈ సామాజికవర్గం ప్రజలు పర్గత్ దినంగా జరుపుకుంటారు.ఎన్నికల రాజకీయాల్లో కులాలు, సామాజికవర్గాలు ఎంత కీలక పాత్ర పోషిస్తాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తాజాగా జరిగిన ఎన్నికల్లో మూడోసారి గెలుపొందిన బీజేపీ, తమ గెలుపులో దళిత వర్గం పాత్రను గుర్తిస్తూ.. వారిని తమతోనే కట్టిపడేసుకునే వ్యూహంలో భాగంగా వాల్మీకి జయంతి నాడు హర్యానా కొత్త ప్రభుత్వాన్ని కొలువుదీరేలా ఏర్పాట్లు చేసింది. వాల్మీకి జయంతిని సెలవు దినంగా హర్యానా ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.భారత రాజకీయాల్లో కొన్ని సామాజికవర్గాలు, కులాలను కొన్ని రాజకీయ పార్టీలకు బలమైన ఓటుబ్యాంకుగా పరిగణిస్తుంటాయి. ఆ క్రమంలో మొదటి వరుసలో ముస్లిం మైనారిటీలు, ఆ తర్వాత దళిత, ఆదివాసీలు కనిపిస్తుంటారు. ఈ వర్గాల ఓటర్లలో ఐక్యత, గంపగుత్తగా ఒకవైపే ఓటేసే స్వభావం వీరిని కొన్ని పార్టీలకు ఓటుబ్యాంకుగా మార్చేసింది. సమాజంలో అధిక సంఖ్యలో ఉండే ఇలాంటి వర్గాలను ఆకట్టుకుంటూ కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు కొన్ని దశాబ్దాలుగా రాజకీయం చేస్తూ వచ్చాయి. ఇప్పటికీ చేస్తున్నాయి. హిందూ అస్థిత్వం ప్రధాన ముడిసరుకుగా రాజకీయం చేస్తున్న కమలదళం.. కాంగ్రెస్ ఓటు బ్యాంకును చెదరగొడితే తప్ప విజయాలు సాధించలేమన్న విషయాన్ని గుర్తించింది.ముస్లిం మైనారిటీలను ఎలాగూ తమవైపు తిప్పుకోలేమని భావించిన బీజేపీ మిగతా ఓటుబ్యాంకు వర్గాలను కాంగ్రెస్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కారణంగా నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైన అగ్రవర్ణాలు, ఓబీసీ వర్గాలను సైతం ఏకం చేయడంలో కొంతమేర సఫలమైంది. ఇప్పుడు తమ పార్టీ అంత్యోదయ విధానాల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు వారికి అందేలా చూస్తూ.. మరోవైపు పార్టీ వైపు ఆకర్షితులను చేసుకుంటోంది. దీన్ని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి దగ్గరవుతున్న దళితులను దూరం చేసేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని విస్తృతంగా ప్రచారం చేసింది. కొందరు బీజేపీ నేతల నోటి దురుసు వ్యాఖ్యలు సైతం కాంగ్రెస్ ప్రయత్నాలకు ఊతమిచ్చినట్టయింది. ఫలితంగా చావుతప్పి కన్ను లొట్టపోయిన స్థితిలో మిత్రపక్షాల సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితికి బీజేపీ చేరుకుంది.ఈ ఫలితాలు ఇచ్చిన షాక్ నుంచి తేరుకున్న కమలదళం అగ్రనాయకత్వం.. దిద్దుబాటు చర్యలు చేపట్టింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వాటి ఫలితం కనిపించింది.

రాష్ట్రంలో సంఖ్యాబలం ప్రకారం జాట్ల తర్వాత రెండవ అతిపెద్ద సమూహం దళితులే. రాష్ట్ర జనాభాలో 21 శాతం వరకు దళితులున్నారు. జాట్–దళిత్ ఓటుబ్యాంకు ద్వారా లోక్‌సభ ఎన్నికల్లో 10కి 5 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ.. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే కాంబినేషన్‌తో అధికారం సాధించాలని ప్రయత్నించింది. కాంగ్రెస్ ప్రయత్నాలకు బ్రేకులు వేసేందుకు.. ఆ పార్టీలోని దళిత నేత, సీఎం అభ్యర్థి రేసులో ఉన్న ఎంపీ కుమారి శెల్జా 'అలక'ను బీజేపీ 'ఆయుధం'గా మలచుకుంది. శెల్జా అంశాన్ని దళితుల ఆత్మాభిమానంతో ముడిపెట్టి వారిని కాంగ్రెస్ పార్టీకి కొంతమేర దూరం చేయగలిగింది. కాంగ్రెస్‌ను దళిత వ్యతిరేకిగా, పెత్తందారీ వర్గాల అనుకూల పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. తాజాగా వాల్మీకి జయంతి రోజున ప్రమాణ స్వీకార కార్యక్రమం ద్వారా దళిత వర్గాలకు బలమైన సందేశాన్ని పంపే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రారంభించిన అయోధ్య రామాలయంతో పాటు ఆ పట్టణంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. రామాయణ ఇతిహాసాన్ని రచించిన మహర్షి వాల్మీకి పేరును ఆ ఎయిర్‌పోర్టుకు పెట్టడం ద్వారా పురాణ, ఇతిహాస ముఖ్యులకు తమ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత ఏంటో చాటిచెప్పే ప్రయత్నం చేసింది. అప్పటి వరకు రోడ్ల నుంచి విమానాశ్రయాలు, విశ్వవిద్యాలయాల వరకు గత ఇందిర, రాజీవ్, నెహ్రూ వంటి ఒకే కుటుంబ నేతల పేర్లు ఎక్కువగా పెట్టేవారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వివిధ సాధువులు, మత చిహ్నాల పేరుతో వివిధ సమాజాలకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తోంది.2015 అక్టోబర్‌లో హర్యానాలోని నాటి ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఒక యూనివర్సిటీకి మహర్షి వాల్మీకి పేరు పెట్టారు. 2016లో అక్టోబర్ 17న వాల్మీకి జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 2021లో, మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని మంత్రివర్గం కైతాల్ విశ్వవిద్యాలయం పేరును మహర్షి వాల్మీకి సంస్కృత విశ్వవిద్యాలయంగా మార్చింది. పానిపట్‌లోని రైల్వే రోడ్డు కూడలికి మహర్షి వాల్మీకి చౌక్‌గా నామకరణం చేసింది. వాల్మీకి మహర్షి కలలుగన్న రామరాజ్యాన్ని నిలబెట్టుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, దళితులను తమవైపు తిప్పుకునే వ్యూహంతో వ్యవహరిస్తోంది. వాల్మీకి జయంతి కాకుండా, ఇతర సాధువుల సహకారాన్ని కూడా బీజేపీ గుర్తించింది. జూన్ 2022లో చండీగఢ్‌లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసాన్ని 'సంత్ కబీర్ కుటీర్'గా వ్యవహరించడం మొదలుపెట్టింది.

మెసేజ్ ల ద్వారా ప్రజలను అలర్ట్ చేయండి: చంద్రబాబు

ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ఆ జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు.. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలబడి తుపానుగా మారే ఛాన్స్.. మూడ్రోజుల ఏపీలో భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. %ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విశాఖ, కడప, తిరుపతి, గుంటూరు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది.. ఐతే బంగాళాఖాతంలో అల్పపీడనం పశ్చిమ వాయువ్యం దిశగా కదిలి మరింత విస్తరించింది. అది మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశముంది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉరుములు మెరుపులతో ఆగకుండా వర్షం కురుస్తూనే ఉంది. భారీ వర్షాల హెచ్చరికతో చిత్తూరు.. తిరుపతి జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం.

మరోవైపు తమిళనాడులో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాంజావూర్, తిరునారూర్, తిరుకొట్టై జిల్లాల్లో కుండపోత వాన పడటంతో రహదార్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తేని జిల్లాలో జలపాతాలు ప్రమాదకరస్థాయికి చేరుకున్నాయి. వచ్చే 48గంటల నుంచి తమిళనాడు వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని ఐఎండీ హెచ్చరించింది. చెన్నై, కాంచీపురం, తిరువల్లూరుకు ఆరెంజ్ అలర్ట్.. మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది.

ఏపీలో విద్యార్థులకు సెలవులు పొడిగింపు.. !

ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. వర్షాలు తీవ్రతగా ఎక్కువగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సెలవులు పెంచే అవకాశం ఉంది.%అల్పపీడనం కారణంగా ఏపీ సర్కార్ అలెర్ట్ అయింది. వర్ష ప్రభావం ఉన్న జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాలువలు, చెరువులు, నీటి వనరుల వద్ద అలెర్ట్‌గా ఉండి, పర్యవేక్షణ ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్‌లు పంపి అలెర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్స్‌కు కాల్స్‌కు వెంటనే రెస్పాండ్ అవ్వాలన్నారు.ఈ క్రమంలో ప్రకాశం జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టింది. తీర ప్రాంత మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. దసరా సెలవులు ముగియడంతో ఏపీలో సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. వర్షం కారణంగా పలు జిల్లాల్లో నేడూ సెలవు ప్రకటించారు. రానున్న 4 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందన్న వెదర్ డిపార్ట్‌మెంట్ వార్నింగ్‌తో సెలవులు పొడిగించే అవకాశం లేకపోలేదు. అలాగే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దుచేశారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే సోమశిల జలాసానికి నీరు వచ్చే అవకాశం ఉందని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే 0861-2331261, 7995576699, 1077 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. పెన్నా పరివాహక ప్రాంతాలను అప్రమత్తం చేశామని చెప్పారాయన.ఏపీలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలుంటాయని హెచ్చరించింది విశాఖ వాతావరణ విభాగం. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతుందని.. దక్షిణ కోస్తాలో అతి భారీ వర్షాలుంటాయని సూచించింది.

సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోట- కెటిఆర్

సానుభూతిని తెలియజేస్తున్నాను. దేశంలోని ప్రజా ఉద్యమాలకు ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటు అని కేటీఆర్ అన్నారు కేటీ

నృత్య కళాకారిణి అన్వికను సన్మానించిన సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్



ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 14 :ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని పట్వారీ గూడ గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నారి నృత్య కళాకారిణి కిన్నెర్ల అన్విక ను ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లె శ్రీధర్, సంఘ ప్రధాన కార్యదర్శి ఆనంద్ లు పట్వారీ గూడ గ్రామం లో శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది.. అలాగే చిన్నారి తల్లిదండ్రులు కిన్నెర్ల అవినాష్ రెడ్డి మౌనిక దంపతులను కూడా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ....నాట్యంలో చక్కటి శిక్షణ పొంది ఏడేళ్ల ప్రాయంలోనే సప్తపదులను కళ్లకు కట్టినట్లు తన నాట్యంతో మంత్రముగ్ధులను చేస్తున్న చిన్నారిని అభినందించడం జరిగిందని.పిల్లల ప్రతిభను గుర్తించి వారిలో దాగి ఉన్న కళలు ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు కృషి చేస్తున్న చిన్నారి తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరిగిందని.మా సకల కళా సంక్షేమ సంఘం చిన్నారి కళా ప్రదర్శనను రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించేం దుకు మా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సకల కళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్, చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక గ్రంథాలయం ప్రారంభం

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 14 : జగిత్యాల జిల్లా మేడిపెల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక ((గ్రంథాలయం) మన గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన సంపతి రాజ్ కుమార్, గౌరీ అనుప్రియ, దొడ్డి రవీనా, సందెల గణేష్ చేతుల మీదుగా నేడు ప్రారంభించడం జరిగింది. దాతల సహకారంతో మనఊరు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ లైబ్రరీ అన్ని రకాల పుస్తకాలతో అందుబాటులోకి రావడంతో రాబోయే రోజులలో మరింత మంది ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తోడ్పడుతుందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గ్రామం నుండి వివిధ రంగాలలో ఉద్యోగాలు చేస్తున్న వారిని సత్కరించడం జరిగింది. అలాగే నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆనంద్ .మన ఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెల్మ నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత, మాజీ ఎంపీటీసీ నాయిని మమత రవి, కార్యదర్శి ప్రవీణ్, గ్రామంలోని అన్ని యూత్ ల సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దాతలు అందరికి మరియు ఈ నిర్మాణానికి సహకరించిన మరియు ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన సమతా నవీన్ రెడ్డి, మన ఊరు వేల్ఫేట్ అసోసియేషన్ వల్లంపల్లి సభ్యులు.

ప్రజావాణి కార్యక్రమంలో 08 ఫిర్యాదులు స్వీకరణ

జోగులాంబ గద్వాల్ (మన వెలుగు) అక్టోబర్ 14 :ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించారు. వారి సమస్య లను సావధానంగా వినీ అర్జీలను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. బాధితు లకు ప్రతి సోమవారం అందుబాటులో ఉంటానని, బాధితులు ఎవరైనా తమకు పోలీస్ స్టేషన్ లో న్యాయం జరగలేదని భావించినట్లు అయితే ప్రతి సోమవారం నేరుగా తమని కలిసి పిర్యాదు ఇవ్వవచ్చని అన్నారు.భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడటం జరుగుతుం దని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కా రం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామ న్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్య మైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదా లకు సంబందించి 02 పిర్యాదులు.ఇంటి నిర్మాణాన్ని అడ్డు కుంటున్నారని -01 పిర్యాదు.గొడవలకు సంబందించి -02 ఇతర అంశాలకు సంబంధించి -03 పిర్యాదులు రావడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మంత్రగాళ్లను ఒక్కొక్కళ్ళను చంపబోతున్నాం

జగిత్యాల జిల్లాలోని కట్లకుంటలో వాల్ పోస్టర్ల కలకలం


గ్రామ మంత్ర గాళ్లర తస్మాత్ జాగ్రత్త... మా సంస్థ కు అందిన అనేక ఫిర్యాదుల ఆధారంగా మంత్ర గాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నం. ఆ పని గచ్చు నూతి దగ్గర ఉన్న ఇద్దరి మంత్ర గాల్ల తో మొదలుపెడతాము ఆ తరువాత గుండ్ల వాడ కట్టు, గొలొల్ల వాడ కట్టు, గొండ్లోల్లు, పాల కేంద్రం చుట్టూ పక్కల మరియు మాల మాదిగల వాడ కట్టులో వున్న మంత్రగాళ్లు అందరినీ చంపుతం.. ఎవరు ఎప్పుడు ఎలా చేస్తారో మాకే తెలియదు.

గ్రామ ప్రజలకు మనవి ఇప్పటి వరకు మీరు చూస్తూ ఎలా వున్నారో అలాగే వుండండి అలా కాకుండా మంత్ర గాళ్ళకు సపోర్ట్ చేశారో మీకు కూడా ప్రాణ పాయం వుండొచ్చు. అనేక మంది అనేక బాధలు పడుతూనే వున్నారు ఈ మంత్ర గాల్లా వల్ల.

ఇట్లు
ప్రజల మంచి కోరే సంస్థ

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 14 : మంత్రగాళ్లను ఒక్కొక్కళ్ళను చంపబోతున్నాం అంటూ జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో వాల్ పోస్టర్ల కలకలం రేపుతోంది. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని పలుచోట్ల గుర్తు తెలియని వ్యక్తులు మంత్రగాళ్లను ఒక్కొక్కళ్ళను చంపబోతున్నాం అంటూ వాల్ పోస్టర్ లను అతికించారు. ఆ వాల్ పోస్టర్ లో మంత్రగాళ్లు తస్మాత్ జాగ్రత్త మా సంస్థకు అందిన అనేక ఫిర్యాదుల ఆధారంగా మంత్రగాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నాం ఈ పని కట్లకుంట గ్రామంలో గల గచ్చునుతి దగ్గర ఉన్న ఇద్దరు మంత్రగాళ్లతో మొదలు పెడతాము, ఆ తర్వాత గుండ్లవాడ గొల్ల మరియు గౌండ్ల వాడ పాల కేంద్రం చుట్టుపక్కల మరియు మాల మాదిగల వాడకట్టులలో ఉన్న మంత్రగాళ్లు అందరిని చంపుతాము ఎవరిని ఎప్పుడు ఎలా చంపుతామో తెలియదు. ముఖ్యంగా గ్రామ ప్రజలకు మనవి ఇప్పటివరకు మీరు చూస్తూ ఎలా ఉన్నారో అలాగే ఉండండి అలా కాక మంత్రగాళ్లకు సపోర్టు చేశారో మీకు కూడా ప్రాణా పాయం ఉండొచ్చు అని అనేకమంది బాధలు పడుతున్నారు. ఈ మంత్రగాళ్ళ వల్ల అంటూ వాల్ పోస్టర్లు అతికించారు. ఇట్లు గ్రామ ప్రజల మంచి కోరే సంస్థ అని పోస్టర్ అతికించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ వాల్ పోస్టర్ల పని ఆకతాయిల లేక నిజమైన వార్నింగా అనేది తెలియక తికమక పడుతున్నారు గ్రామస్తులు. ఏదిఏమైనా మంత్రగాళ్లను చంపబోతున్నామని ఇలా బహిరంగంగా చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

-అక్టోబర్ 21న ఫ్లాగ్ డేను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ
- ప్రజలు, విద్యార్థులు వారోత్సవాలలో పాల్గొనాలి- జిల్లా ఎస్పీ పిలుపు

ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అమరులైన పోలీసుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం) ను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పిలుపు నిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు కార్యాలయాలలో మరియు ప్రజల సమక్షంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రజాహిత కార్యక్రమాల కు సంబంధించి వివరాలను విడుదల చేయడం జరిగింది. ఈ ప్రజాహిత కార్యక్రమాల లో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఫ్లాగ్ డే ను విజయవంతం చేయాలని తెలిపారు.

అక్టోబర్ 21, ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం)..

అక్టోబర్ 21న స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు కలిసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ, ఇతర శాఖల ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. ముఖ్య అతిథులుగా పాల్గొంటున్న అమరవీరుల కుటుంబ సభ్యులకు అత్యంత గౌరవంతో ఆహ్వానించి బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుంది.

మెగా రక్తదాన కార్యక్రమం...

జిల్లా పోలీసులు మరియు ప్రజల సహకారంతో ఈనెల 26వ తారీకున స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు భారీ ఎత్తున మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమం....

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలల్లో, కళాశాలలో ఆన్లైన్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, చేయు విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన అంశాలపై, పోలీసులు చేసిన ప్రతిభ, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. ఆన్లైన్ ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్లో మండలల వారీగా విద్యార్థులను పోలీస్ స్టేషన్కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహనను కల్పించడం జరుగుతుంది.

సైకిల్ ర్యాలీ....

అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీసులు మరియు రెండవ బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా ఈనెల 25వ తారీఖున ఆదిలాబాద్ పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల చిత్రపటాల ఏర్పాటు...

వారోత్సవాలు మొదలు నుండి పూర్తి అయ్యేవరకు ఆదిలాబాద్ జిల్లాలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటుచేసి జిల్లా ప్రజలకు వారి ప్రాణత్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు.

షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు....

జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, మరియు వీడియో గ్రాఫర్లకు, చిన్న డైరెక్టర్లకు, ప్రజలందరికీ పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు కమ్యూనిటీ పోలీసింగ్ మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులు చేసే సేవ, ఇతర పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ ఫిలిం వీడియోలను రూపొందించాలని, ఉత్తమ మొదటి మూడు ఫోటోలను మరియు వీడియోలను జిల్లా స్థాయిలో బహుమతిని ప్రధానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియ జేశారు. ఈ ఫోటోలను మరియు వీడియోలను ఈనెల 23 తారీకు లోగా వివరాలతో సహా జిల్లా పోలీసు కార్యాల యంలో ఎన్ఐబి మరియు ఐటి కోర్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది
-300 రోజులైనా ఆరు గ్యారంటీలకు అతి గతి లేకుండా పోయింది
- ప్రజాపాలన దరఖాస్తులెన్ని పరిష్కరించారు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 14 :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచిన , ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ముఖ్యంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసి, ప్రజల వ్యతిరేకతను మూట గట్టుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ ముగింపుకు సమయం దగ్గర పడిందని , వీణవంక మండలంలోని నాయకులు, కార్యకర్తలందరూ మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించి , బిజెపి సభ్యత్వ నమోదులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కోసం అన్ని వర్గాల ప్రజల ఓట్లను దండుకో వడానికి 420 హామీలను, రకరకాల డిక్లరేషన్లతో ప్రజలను మభ్య పెట్టే రీతిలో మేనిఫెస్టోను రూపొందించిందన్నారు. అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచిన మేనిఫెస్టో లో ని అంశాలను నెరవేర్చకుండా దాటవేత ధోరణి అవలం బిస్తుందన్నారు. ముఖ్యంగా సీజన్ ముగిసిన రైతు భరోసా సహాయం అందించలేదని, రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తించలేదన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగుల భర్తీ కార్యక్రమం అటకెక్కిందన్నారు. వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లను పెంచలేదని, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 నేటికీ అందించకుండా అర్హులైన మహిళలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అనేక చెప్పుకుంటూ వెళితే కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా చెప్పిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. హామీలను అమలు కోసం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరించి నెలలు గడిచిపోయిందని, వాటినీ ఎందుకు స్వీకరించిందో. దరఖాస్తుల పరిస్థితి ఏంటో . తెలియని పరిస్థితి ఉందన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజుకో రాజకీయద్రామా చేస్తుందన్నారు. ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ కు, టైంపాస్ రాజకీయాలకు కాంగ్రెస్ అలవాటు పడిపోయిందన్నారు. కులగణన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ ఓ డ్రామా చేస్తుందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ చెన్నమధవుని నర్సింహ రాజు మండల ప్రధాన కార్యదర్శి సదానందం నాయకులు గణపతి సారయ్య ఎంపీటీసి మోరే స్వామి బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొడి నోటిని ఎదుర్కోవటానికి చిట్కాలు

మీరు ఎప్పుడైనా డ్రై మౌత్ స్పెల్ ద్వారా వెళ్ళినట్లయితే, అది ఎంత అసౌకర్యంగా ఉంటుందో మీకు తెలుసు. వైద్య పరిభాషలో జిరోస్టోమియా అని పిలుస్తారు, ఈ రోజుల్లో ప్రజలలో నోరు పొడిబారడం చాలా అసాధారణం కాదు.

నరాల నష్టం: నోరు పొడిబారడం అనేది మెడ లేదా తలపై గాయం కారణగా నరాల దెబ్బతినవచ్చు.కొన్ని వ్యాధుల దుష్ప్రభావాలు: అల్జీమర్స్, మధుమేహం, రుమటాయిడ్ ఆర్థరైటిస్, రక్తహీనత, గవదబిళ్లలు, స్ట్రోక్, సిస్టిక్ ఫైబ్రోసిస్ మొదలైన వైద్య పరిస్థితులు పొడి నోరు వెనుక కారణాలు కావచ్చు.

మందులు మరియు చికిత్సలు: మెడ లేదా తల యొక్క రేడియేషన్ చికిత్సలు నోటి పొడిబారడానికి దారి తీయవచ్చు, అలాగే విరేచనాలు, మూర్ఛ, మొటిమలు మరియు ఊబకాయం వంటి వాటికి చికిత్స చేయడానికి ఉపయోగించే కొన్ని ప్రిస్క్రిప్షన్ మందులు.

సరికాని జీవనశైలి: మీ నోరు తెరిచి శ్వాస తీసుకోవడం వల్ల మీ నోరు వేగంగా ఎండిపోతుంది. పొగాకు నమలడం మరియు ధూమపానం మీ నోటిలో లాలాజలం యొక్క సహజ ఉత్పత్తిని అడ్డుకుంటుంది.డీహైడ్రేషన్: నిర్జలీకరణానికి దారితీసే అధిక చెమట, జ్వరం, విరేచనాలు, కాలిన గాయాలు, వాంతులు మరియు రక్త నష్టం వంటి ఆరోగ్య పరిస్థితులు కూడా నోరు పొడిబారడానికి దారితీయవచ్చు.

మీరు పొడి నోరును ఎదుర్కొంటుంటే, మీ శరీరంలో సాధారణ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి, వాటితో సహా:

తరచుగా దాహం (దుహ్!)
చెడు శ్వాస
మీ నోటిలో పొడి, జిగట అనుభూతి
పొడి, పచ్చి మరియు ఎరుపు నాలుక
నాలుక మరియు నోటిలో జలదరింపు లేదా మంట
పొడి నాసికా మార్గం మరియు గొంతు బొంగురుపోవడం
గొంతు మంట

నోరు పొడిబారడానికి తీసుకోవలసిన చర్యలు:

మీ కెఫిన్ తీసుకోవడం పరిమితం చేయండి: కెఫిన్ మీ నోటిలోని లాలాజలాన్ని గ్రహిస్తుంది

డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

సత్యనారాయణ,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్ఐ వంశీదర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ (మన వెలుగు) అక్టోబర్ 14 :ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించారు. మొదట పోలీస్ సిబ్బంది యొక్క గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు, పోలీస్ సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలిం చారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్ (రిసెప్షనిస్ట్)రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు, సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు, ఈ కాప్స్ రైటర్ రూమ్ లో విధులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండా లని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 గంటలు గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగు తున్నాయని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్

ప్రజావాణిలో న్యాయం చేయాలంటూ అధికారులను నిలదీసిన సామాన్యుడు

- ప్రజావాణి ఫిర్యాదు డిస్పోసల్ అంటూ తప్పుడు ఎంట్రీ చేసిన డిఎంఅండ్ హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది

- గంటలో రిపోర్టు కావాలంటూ

డెడ్ లైన్ పెట్టిన ఫిర్యాదు దారుడు

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 14 :ప్రజావాణిలో న్యాయం చేయాలంటూ అధికారులను నిలదీసిన సామాన్యుడు, సామాన్యుడికి కడుపు మండితే ఎలా ఉంటుందో అధికారులకు చుక్కలు చూపించాడు ఓ ఫిర్యాదు దారుడు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో నరేష్ అనే ఓ సామాన్యుడు తన తండ్రికి బీపీ చెక్ చేయకుండానే ఓ డాక్టర్ ఆదేశాల మేరకు లేడీ నర్సింగ్ ఆఫీసర్ సెలైన్ పెట్టి ట్రీట్మెంట్ ఇవ్వడంపై, ఓ ప్రముఖ టీవీ ఛానల్ లో వార్త వైరల్ గా మారింది. ఆ వార్తకు జిల్లా అధికారులు స్పందిం చకపోవడంతో కాలానుక్రమంగా వచ్చిన ప్రజావాణిలో తన తండ్రికి జరిగిన అన్యాయాన్ని ఫిర్యాదు రూపకంగా అధికా రులకు నివేదించుకున్నాడు. హాస్పిటల్లో తన తండ్రికి జరిగిన అన్యాయాన్ని సిసి ఫుటేజ్ లు తనిఖీ చేసి తనకు న్యాయం చేయడం లో ఎందుకు జాప్యం చేస్తున్నారని, తనపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై క్రమశిక్షణ రాహిత్య చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీయ గా, ఫిర్యాదుదారు ఫిర్యాదు పత్రం తీసుకున్న అధికారిని పిలిచి సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించగా, ఆ ఫిర్యాదు ఇంకా ఎంక్వైరీ స్థాయిలోనే ఉందని తెలపడంతో, ఫిర్యాదు దారుడైన నరేష్ ఎంక్వ యిరీ స్థాయిలో ఉన్న సమస్యను డిస్పోసల్ అయినట్టుగా ఎందుకు ఆన్లైన్లో పెట్టారు అని ప్రశ్నించి, డిస్పోజల్ అయినట్టు ఆన్ లైన్ పెట్టారు కాబట్టి నాకు ఒక గంటలో దాని రిపోర్ట్ కావాలి అంటూ డెడ్ లైన్ పెట్టగా సంబంధిత అధికారి హుటాహుటిన సంబంధిత సివిల్ ఆస్పత్రి కి వెళ్లి ఉన్నపలంగా రిపోర్టు టైప్ చేయించి సూపరిండెంట్ లేకపోవడంతో ఇన్చార్జిగా ఉన్న అధికారితో సంతకం చేయించి ఫిర్యాదిదారుడు కి అప్పచెప్పే క్రమంలో రిపోర్ట్ పై తేదీ రాయబడి లేకపోవడంతో రిపోర్ట్ తీసుకోవడానికి తిరస్కరించినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికిని ప్రజావాణి ని ఆశ్రయించే ప్రజలకు నెలల తరబడి జాప్యం చేయకుండా సత్వరమే న్యాయం చేయా లని విషయం తెలిసిన ప్రజలు, నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

స్త్రీలకు గండం అండాశయ క్యాన్సర్

స్త్రీలకు గండం అండాశయ క్యాన్సర్ ఒవేరియన్ (అండాశయ) క్యాన్సర్... స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో మూడో స్థానంలో ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌ది మొదటి స్థానం కాగా రెండో స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఆక్రమించాయి. ఇక అండాశయ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. పైగా ఇది చాపకింద నీరులా శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది.

ఒవేరియన్ (అండాశయ) క్యాన్సర్%ా% స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో మూడో స్థానంలో ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌ది మొదటి స్థానం కాగా రెండో స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఆక్రమించాయి. ఇక అండాశయ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. పైగా ఇది చాపకింద నీరులా శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి, దీన్ని నిశ్శబ్ద హంతకిగా పేర్కొంటారు. ఈ క్యాన్సర్ మొదటి, రెండో దశల్లో స్వల్ప లక్షణాలు ఉండటంతో రోగులు వాటిని పెద్దగా పట్టించుకోరు. 60 నుంచి 70 శాతం మంది వ్యాధి ముదిరిన తర్వాతనే వైద్యులను ఆశ్రయిస్తుంటారు. దీంతో చాలామంది ఈ వ్యాధికి గురై తమ ఆరోగ్యాన్ని మరణం అంచులకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో అండాశయ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలి.

%అండాశయాల్లో క్యాన్సర్ కణాలు అపరిమితంగా పెరిగిపోయి పక్కన ఉన్న కణజాలానికి, ఇతర భాగాలకు వ్యాపించడాన్ని అండాశయ క్యాన్సర్ అంటారు. అండాశయాలు స్త్రీలలో గర్భాశయానికి రెండు వైపులా బాదం పప్పు పరిమాణంలో ఉంటాయి. ఇవి అండాల ఉత్పత్తితోపాటు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్లే స్త్రీలలో నెలసరికి దోహదపడతాయి. ఇవి సక్రమంగా విడుదలైనంత కాలం సంతాన లేమి, ఇతర గైనిక్ సమస్యలు దరిచేరవు. ఇక స్త్రీలకు ప్రమాదకరంగా పరిణమించే అండాశయ క్యాన్సర్ వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం కూడా ఉంది. అయితే, ఇలా జరగడానికి కేవలం 5 నుంచి 10 శాతం అవకాశం మాత్రమే ఉంటుంది. మిగిలిన 90 శాతానికి కచ్చితమైన కారణాలను వివరించలేం.కుటుంబ నేపథ్యం ఉంటేరొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్లకు ఒకే జన్యువు కారణమవుతుంది. దాన్ని బ్రాకా జన్యువుగా పిలుస్తారు. ఈ జన్యువు ఉన్నవారిలో రొమ్ము లేదా అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అందుకని వంశంలో లేదా కుటుంబంలో ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ గానీ, అండాశయ క్యాన్సర్ గానీ ఉంటే ఆ కుటుంబసభ్యులకు ఈ క్యాన్సర్లు వచ్చే అవకాశం 5 నుంచి 10శాతం వరకు ఉండొచ్చు. బ్రాకా జన్యువులో బ్రాకా-1, బ్రాకా-2 అని రెండు రకాలు ఉంటాయి. బ్రాకా-1: ఇది రొమ్ము, అండాశయానికి సంబంధించింది. ఇది ఉన్నవారిలో రొమ్ము, అండాశయ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు అధికం. బ్రాకా-2: ఇది రొమ్ము, అండాశయంతోపాటు స్త్రీ, పురుషుల్లో పాంక్రియాటిక్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లకు కారణం అవుతుంది. కాబట్టి, కుటుంబ నేపథ్యం ఉన్నవారికి బ్రాకా పరీక్ష చేయించడం ఉత్తమం. ఈ పరీక్షలో బ్రాకా పాజిటివ్ వస్తే క్యాన్సర్ ముప్పు తగ్గించే సర్జరీలను ముందస్తుగా చేసి, రెండు అండాశయాలను తొలగించడం జరుగుతుంది.

01అండాశయ క్యాన్సర్ మూడు రకాలు

అండాలు, స్త్రీ హార్మోన్లయిన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్‌లను ఉత్పత్తి చేసే అండాశయాలలో అపరిమితంగా పెరిగే కణాల ఆధారంగా అండాశయ క్యాన్సర్ మూడు రకాలు. అవి:

1. ఎపిథీలియల్ ఒవేరియన్ క్యాన్సర్: 90శాతం వరకు వయసు పైబడిన స్త్రీలలో వస్తుంది.
2. జెర్మ్ సెల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాల నుంచి పుడతాయి. యుక్త వయసు అమ్మాయిలలో ఈ క్యాన్సర్ తలెత్తుతుంది.
3. స్ట్రోమల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాలలో హార్మోన్లు ఉత్పత్తి అయ్యే చోట తయారవుతాయి. స్త్రీలలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు చాలా ఎక్కువగా, దీర్ఘకాలికంగా విడుదలవుతూ ఉంటే ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ 3వ స్థానంలో ఉంది. పైన పేర్కొన్న 3 రకాలే కాకుండా ఇంకా ఉప రకాలు ఉంటాయి. స్త్రీలలో 50ఏళ్లు పైబడిన తర్వాత ఎక్కువగా కనిపించే అండాశయ క్యాన్సర్‌ను నిశ్శబ్ద హంతకిగా పేర్కొనవచ్చు. లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి కాబట్టి వ్యాధి ముదిరిన తర్వాతే రోగులు డాక్టర్లను సంప్రదిస్తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే%ా% అండాశయాలు పొత్తికడుపులో చాలా లోపలికి ఉంటాయి. కాబట్టి లక్షణాలు చాలా ఆలస్యంగా వెలుగుచూస్తాయి. అంతేకాకుండా అజీర్తి, యూరినరీ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఈ లక్షణాలు అంత తీవ్రంగా లేకపోవడం వల్ల ఈ క్యాన్సర్‌ను గుర్తించడం అంత సులువు కాదు. అండాశయ క్యాన్సర్‌గా అనుమానించడానికి కొన్ని లక్షణాలు బయటపడవచ్చు.

లక్షణాలు:

కడుపు ఉబ్బరంగా, నొప్పిగా ఉండటం.
అజీర్తి, వికారం, తేన్పులు తదితర జీర్ణసంబంధ సమస్యలు.
యోని స్రావాలు అసాధారణంగా ఉండటం.
మూత్రం ఎక్కువగా లేదా తరచుగా రావడం.
అలసట, జ్వరం.
ఎక్కువగా లేదా అంతకుముందులా ఆహారం తీసుకోకపోవడం.



కొంచెం తినగానే కడుపు నిండినట్టు ఉండటం.
ఊపిరి కష్టంగా ఉండటం.
కలయిక కష్టంగా అనిపించడం.
వెన్నునొప్పి లేదా నడుము నొప్పిగా అనిపించడం.
అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం.
నెలసరి సక్రమంగా లేకపోవడం.

ముందస్తు పరీక్షల్లో బ్రాకా పాజిటివ్ రావడంతో ప్రముఖ హాలీవుడ్ నటి ఏంజెలినా జోలి ముందుజాగ్రత్తగా తన రెండు రొమ్ములు తొలగించుకుని రీకన్‌స్ట్రక్షన్ చేయించుకున్నారు. దీనివల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది.వీరిలో ఎక్కువకుటుంబ నేపథ్యం కలిగిన స్త్రీలలో.పిల్లలు కలగని వారు.సంతానం కోసం అధిక మోతాదులో మందులు వాడిన వారిలో.హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీని దీర్ఘకాలికంగా తీసుకున్న వారు.కొవ్వు పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తీసుకునే వారిలో.వ్యాధి నిర్ధారణ ఇలాఅనుమానిత లక్షణాలు ఉంటే అల్ట్రా సౌండ్‌లో సీఏ-125 మార్కర్ పరీక్ష చేయించుకోవాలి. దీంతోపాటు రక్త పరీక్షలు, పాప్ టెస్ట్ తదితర పరీక్షలతోపాటు సీటీ-స్కాన్, ఎంఆర్ఐ వంటివి కూడా అవసరమవుతాయి. రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే బ్రాకా జీన్ మ్యుటేషన్‌లో తేడాలు ఉన్నప్పుడు ఈ క్యాన్సర్ పరీక్షలు 25 ఏళ్ల వయసు నుంచి చేయించుకోవడం ఉత్తమం. మెనోపాజ్ దశకు ముందు నుంచే ఈస్ట్రోజన్ హార్మోన్‌ను మాత్రమే 5 నుంచి 10 ఏళ్ల కంటే ఎక్కువగా తీసుకుంటే ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరగవచ్చు. ప్రొజెస్టిరాన్ హార్మోన్ కాంబినేషన్‌లో ఈస్ట్రోజన్ తీసుకుంటే ఆ ముప్పు కొంతవరకు తగ్గేందుకు ఆస్కారం ఉంది. అన్ని క్యాన్సర్లలో లాగే అండాశయ క్యాన్సర్‌లోనూ 4 దశలు ఉంటాయి.

1వ దశ: వ్యాధి ఒకటి లేదా రెండు అండాశయాలకు మాత్రమే పరిమితమవుతుంది
2వ దశ: గర్భాశయానికి వ్యాప్తి చెందుతుంది.
3వ దశ: అండాశయాలు, గర్భాశయంతోపాటు లింఫ్ నాళాలు, పొత్తికడుపు లైనింగ్‌కు వ్యాపిస్తుంది.
4వ దశ: పైవాటితోపాటు శరీరంలో ఇతర అవయవాలకు సోకుతుంది.

సర్జరీ థెరపీలతో చికిత్స

వ్యాధి దశల ఆధారంగా సర్జరీ చేయడం, థెరపీలు వంటి చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది. థెరపీలు ఎంతకాలం ఇవ్వాలో కూడా వ్యాధి ఉన్న దశపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ నేపథ్యం ఉండి, బ్రాకా పాజిటివ్ వచ్చిన వారు పిల్లలు పుట్టిన తర్వాత ముందుజాగ్రత్తగా అండాశయాలను తొలగించుకోవచ్చు. ఒకవేళ క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ జరిగితే సర్జరీ, హైపెక్ కీమో థెరపీ చేస్తారు. హైపెక్ అనేది అత్యాధునిక చికిత్సా విధానం. ఇందులో సర్జరీ పూర్తయిన వెంటనే 41- 43 డిగ్రీల ఉష్ణోగ్రతతో కీమో ఇస్తారు. ఈ అండాశయ క్యాన్సర్ చికిత్స తర్వాత మళ్లీ 40 శాతం మందిలో తిరగబెట్టేందుకు ఆస్కారం ఉంది. అప్పుడు కూడా కీమో థెరపీతోనే చికిత్స అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఒక ప్రదేశంలోనే ఆలస్యంగా వస్తే రెండోసారి కూడా సర్జరీ చేయవచ్చు. మనోబలంతో ఉంటే మంచి ఫలితాలు, మెరుగైన జీవితాన్ని పొందడం సాధ్యమే.

వేగం... ఓ వ్యసనం! వీడితేనే... పదిలం!!

చేతిలో స్టీరింగ్... కాలి కింద యాక్సిలేటర్... నరాల్లోకి మైకం మత్తులా కమ్మేస్తుంది... రోడ్డుపై వాహనం వందమైళ్ల వేగంతో దూసుకెళ్తుంది... ఆ అంతులేని వేగం అదుపు తప్పినవేళ... కారు, బైక్ తలకిందులవుతుంది... దేన్నైనా బలంగా ఢీకొడుతుంది... పడుచు ప్రాయానికి నూరేళ్లు నిండుతాయి... ఒకటా.. రెండా.. ఎక్కడో ఒకచోట నిత్యం ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి... అయినా కుర్రకారు వాటి నుంచి పాఠాలు నేర్వరే! ఇంతకీ వీళ్లిలా రెచ్చిపోతూ కన్నవాళ్లకు గర్భశోకం మిగల్చడానికి దారితీసే కారణాలేంటి? యువతని ప్రమాదాలవైపు డ్రైవ్ చేసే అంశాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? మానసిక నిపుణులతో చర్చించాం. వారిచ్చిన సలహాలు.. అభిప్రాయాలు ఇవిగో.

బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఇద్దరు బీటెక్ కుర్రాళ్లు మృత్యువాత గుండెను మెలిపెట్టే ఇలాంటి సంఘటనలు రోజూ చూస్తున్నాం, వింటున్నాం. యువతకి థ్రిల్ కలిగించే వేగం ఎన్నో ప్రాణాల్ని కబళిస్తూనే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తోంది. అందులోనూ 15నుంచి 30 ఏళ్ల వయసువారే అత్యధికులవడం విషాదం. భారత్‌లో అయితే రోడ్డుప్రమాదం కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు.అసలే కుర్రతనం... ఆపై యవ్వనాన్ని కవ్వించేలా క్షణాల్లో వంద కిమీల వేగం అందుకునే అత్యాధునిక కార్లు, బైక్‌లు. థ్రిల్, ఉత్సుకత, సాహసం పేరేదైతేనేం... దూసుకెళ్లడం షురూ. వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తూ సడెన్‌గా బ్రేక్ కొట్టడం, సైడ్ పార్కింగ్ రాడ్‌ని రోడ్డుకి రాపాడిస్తూ నిప్పురవ్వలు రాజేయడం, అర్ధరాత్రి రేసింగ్‌లు... మద్యం, మత్తుపదార్థాలు తీసుకొని రోడ్డెక్కడాలు. వీటిలో అంతులేని ఆనందం వెతుక్కోవాలని చూస్తున్నారే తప్ప క్షణం ఏమరపాటులో పరలోకం చేరతామనే ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు యువత.

స్టీరింగ్ ముందు : ద్విచక్రవాహనం ఎక్కిన, స్టీరింగ్ పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురవుతారా? వందమైళ్ల వేగంతో దూసుకెళ్తారా? 'కానేకాదు కాదు.. ఇంపల్సివ్ నేచర్ (దుందుడుకు స్వభావం) ఉన్నవారు మాత్రమే ఈ తరహా దుస్సాహసానికి ఒడిగట్టి ప్రమాదాల బారిన పడతారు' అంటారు సైకాలజిస్టు డా.టీఎస్‌రావు. వాళ్లకు ముందూ వెనకా ఆలోచన ఉండదు. వాహనం వేగంగా నడిపితే ఒకరకమైన థ్రిల్‌కి గురవుతారు. తర్వాత పరిణామాల గురించి అస్సలు ఆలోచించరు. సహజంగా మనిషిలో ఆలోచనల మెదడు, భావోద్వేగాల మెదడు ఉంటుంది. ఫీలింగ్ బ్రెయిన్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారు అత్యుత్సాహాన్ని మాత్రమే కోరుకుంటారు. దీనికితోడు మద్యం, మత్తుపదార్థాలు తీసుకుంటే మనసు, శరీరం రెండూ నియంత్రణ కోల్పోతాయి.

ఎందుకిలా? : 'తాగుడు, పేకాటలాగే ర్యాష్ డ్రైవింగ్ కూడా వ్యసనమే' అంటారు మరో మానసిక నిపుణురాలు గీతా చల్లా. ఈ వ్యసనానికి లోనైన వాళ్లలో భయం, భక్తి ఏమీ ఉండదు. కారు పోతే కొత్త కారు వస్తుంది. డబ్బుతో దేన్నైనా మేనేజ్ చేయొచ్చనే అతి ఆత్మవిశ్వాసం. దాంతో తాగి డ్రైవ్ చేయడం, పొద్దంతా నిద్రపోయి రాత్రుళ్లు జల్సాలు చేయడం.. స్పీడ్ డ్రైవింగ్, రేసింగ్‌లో పాల్గొనడం తప్పు కాదనే భ్రమలో ఉంటారు. ఒకవేళ ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి.. ప్రసార మాధ్యమాల్లో విపరీతమైన ప్రచారం జరిగినా వీళ్లలో చిన్నపాటి మార్పు రాదు అంటారు గీతా. వ్యక్తిగతంగా ఎలాంటి బరువు బాధ్యతలు లేకపోవడం.. కన్నవాళ్ల అతిగారాబం. ఇంకొందరు పిల్లలు నయానోభయానో తల్లిదండ్రులను ఒప్పించి కార్లు, బైక్ కొనేలా చేస్తుంటారు. డబ్బున్నవాళ్లే కాదు.. పేదవారిలో సైతం ఈ తరహా స్వభావం ఉన్న కుర్రకారు లేకపోలేదు. స్నేహితులు, సహాధ్యాయుల ప్రభావం వీరిపై బలంగా పనిచేస్తుంది. వాహనాల్ని వేగంగా నడిపిస్తేనే మజా అనుకుంటారు. స్పీడ్ డ్రైవింగ్ ఇష్టం లేకపోయినా స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి వారితో జత కూడి ప్రాణాలు కోల్పోతున్నవారెందరో. 'యవ్వనంలో శారీరకంగా సంభవించే మార్పులు సైతం ఈ ధోరణికి కారణం అవుతాయి. శరీరంలోని కీలక హార్మోన్లలో ఎడ్రినలిన్ ఒకటి. దీన్నే 'ఫైట్ ఆఫ్ ఫ్లైట్ హార్మోన్' అంటారు. శరీరానికి ఉద్రేకం కలిగినపుడు ఈ హార్మోను విడుదలవుతుంది. కండరాలు బిగుసుకుంటాయి. రక్తప్రసరణ పెరుగుతుంది. శరీరం నొప్పులు నీరసం, బాధల్ని తాత్కాలికంగా విదుల్చుకుంటుంది. దీనివల్ల ఒక ప్రశాంతత, హాయి కలుగుతుంది.. ఈ హాయికి అలవాటుపడితే రాష్ డ్రైవింగ్ వ్యసనం ముదురుతుంది' అని మరో కోణం వివరిస్తారు టీఎస్ రావు.

ఏం చేయాలి?

ఒక ప్రమాదంలో ఒకరు చనిపోతే మొత్తం కుటుంబమే విషాదంలో మునిగిపోతుంది. పిల్లలపైనే ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రుల బాధైతే వర్ణనాతీతం. ఈ ప్రమాదాల్ని అరికట్టాలంటే ఏం చేయాలి? బాల్యం నుంచే పిల్లలకు డ్రైవింగ్, నిబంధనల పట్ల అవగాహన కల్పించాలి. 12 నుంచి 18 ఏళ్లు డ్రైవింగ్‌కి సరైన వయసు. తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు..వారిని ఉత్తమ చోదకులుగా తీర్చిదిద్దాలి. రవాణాశాఖ, పోలీసులు రోడ్డుభద్రతా వారోత్సవాలు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుంటారు. ఇలాంటివి పాఠాలుగా మార్చి తరగతి గదుల్లోనే బోధించాలి. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్ చేసినా, తాగి పట్టుబడ్డా ఇంకోసారలా చేయకుండా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేయాలి. వెబ్‌సైట్లలో, రోడ్డు కూడళ్లలో వారి ఫొటోలు పెడుతుండాలి. తప్పు చేస్తే శిక్ష వెంటనే అమలు చేయాలి. ఇంటికి చలానాలు పంపిస్తాం, తర్వాత చూస్తాం.. అంటే తప్పు చేసే వారిలో ఒకరకమైన నిర్లిప్తత, తేలికభావం వస్తుంది. సమ వయస్కులు, సినిమా తారలు.. సమాజంపై అత్యధిక ప్రభావం చూపిస్తారు. దుందుడుకు స్వభావం ఉన్నవాళ్లకు వీరితో పాఠాలు చెప్పించాలి. తాగితే రోడ్డుమీదకు రావొద్దు. రోడ్డుమీదికొచ్చినా వేగాన్ని నియంత్రించేలా కారు, బైక్ ఏర్పాట్లుండాలి. దానికన్నా ముందు వాహనం తాళంచెవి ఇచ్చేముందే కన్నవాళ్లు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి. రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 ప్రమాదాలు అత్యధికంగా జరిగే కాలం. అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో వాహనాలు బయటికి తీయొద్దు. అతివేగం ఇష్టపడేవారు సాధ్యమైనంతగా వాటిని నడపకుండా దూరంగా ఉండాలి. స్పీడోమీటరుపై కుటుంబసభ్యుల ఫొటోలు అతికించుకోవాలి.

గెలవడానికి... ఫెయిల్యూర్ సీవీ

డిగ్రీలు చేతికొచ్చింది మొదలు.. అర్హత, అనుభవాలతో చక్కని రెజ్యూమ్ క్రియేట్ చేసుకుంటారు. కానీ, మీరెప్పుడైనా ఫెయిల్యూర్ సీవీ (కర్యులమ్ వీటా) క్రియేట్ చేసుకున్నారా? 'ఏంటిది.. ఉద్యోగాల వేటలో ఉన్నప్పుడు శుభం పలకకుండా.. ఓటములతో కూడిన ఫెయిల్యూర్ సీవీ గురించి మాట్లాడతారేంటి?' అనేగా మీ సందేహం. అయితే, మీకు ఫెయిల్యూర్ సీవీ గురించి తెలియదన్నమాట. ఇప్పటికైనా తెలుసుకుని రాసేయండి. చేజిక్కించుకోవాల్సిన మరెన్నో విజయాలకు ఈ సీవీ దారి చూపిస్తుంది. ఈ ఫెయిల్యూర్ సీవీ మీ కోసం మీరు రాసుకునేది. ఒకటి రెండు పేజీల రెజ్యూమ్ మీ కెరీర్‌కి ముందు మాట అయితే.. ఫెయిల్యూర్ సీవీ మిమ్మల్ని మీరు తర్కించుకుని రాసుకునే పుస్తకం అన్నమాట.

ఎలా క్రియేట్ చేయాలి?

రెజ్యూమ్‌లో అర్హతలు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, మీకు ఉన్న అదనపు అర్హతల గురించి చూడ చక్కగా రాస్తారు.అది చదివిన వారు మీరు రాసిన వాక్యాల మధ్యే ఆలోచించొచ్చు. కానీ, మీకు తెలుసు రెజ్యూమ్ వెనుక జర్నీ గురించి. వాటికి అక్షర రూపం ఇస్తే మీ ఫెయిల్యూర్ సీవీ రూపుదిద్దుకుంటుంది. మీకు ఇంజినీరింగ్‌లో 70 శాతమే ఎందుకు వచ్చింది? ఏడాదిగా ఉద్యోగాల వేటలో ఉన్నా ఎందుకు ఉద్యోగం సాధించలేకపోతున్నారు? ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎందుకు తడబడుతున్నారు? లోపం ఎక్కడుంది?.. లాంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే మీకు ఫెయిల్యూర్ సీవీ ఉండాల్సిందే. కాస్త ఓపికతో మీ లోపాల్ని గ్రహించి రాసుకోండి. ఇతరులకు సమర్పించే పత్రం కాదు. మీకు మీరు ఇచ్చుకొనే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇది. నిజాయితీగా నిశిత పరిశీలనతో రాసుకోండి. మీ పరాజయాలు, పరిధుల్ని రాసుకుని, వాటి పక్కనే మీలోని పాజిటివ్ అంశాల్ని జోడించండి. ఎక్కడ లోపం ఉందో విశ్లేషించండి. దీంతో ఉద్యోగాల వేటలో చేసిన తప్పులే మళ్లీ చేయడానికి ఆస్కారం ఉండదు.

ఏం నేర్చుకోవాలి?

ఇంటర్వ్యూకి డైనమిక్‌గా రెడీ అయ్యి వెళ్లడానికి ముందే మీరెంత వరకూ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారో తెలుసుకునేందుకు వీలుంటుంది. బలహీనతల్ని వెతికి పట్టుకునేందుకు రాసుకునే పత్రమే ఫెయిల్యూర్ సీవీ. పొందాలనుకునే ఉద్యోగం పట్ల మీరెంత నిబద్ధతతో ఉన్నారో ఇంటర్వ్యూ చేసేవారి కంటే ముందే మీకే తెలుస్తుంది. అంతేకాదు.. గతంలో మీరు చేసిన తప్పుల్ని ఒప్పుకొంటూ.. అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడొచ్చు. మీతో మీరు సెల్ఫ్‌చెక్ చేసుకోవడంతో.. గుర్తుంచుకోవాల్సిన అంశాలు మదిలో బలంగా నాటుకుంటాయి. అప్పటి వరకూ అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురి చేసిన ఓటమిపై విజయం మీదవుతుంది.

అందుకో సమాధానమే!

ఇంటర్వ్యూల్లో మీరు సాధించిన విజయాలే కాదు. మీకు ఎదురైన ఓటముల గురించీ అడగొచ్చు. వాటిని మీరెలా స్వీకరిస్తారో తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు మీ నుంచి వచ్చే సమాధానంలో మానసికంగా మీరెంత బలమైన వ్యక్తో తెలుస్తుంది. మీ కంటూ ఓ ఫెయిల్యూర్ సీవీ ఉంటే.. తడుముకోరు. సూటిగా వారి కళ్లలోకి చూస్తూ సమాధానం చెబుతారు. మీరు చేపట్టిన ప్రాజెక్టు ఎందుకు సక్సెస్ కాలేదో వివరిస్తారు. చేసిన పొరపాట్ల నుంచి మీరేం నేర్చుకున్నారో ఆత్మవిశ్వాసంతో చెబుతారు. ఎదుటివారిని నిందించడం మానేసి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదో వివరిస్తారు. దీంతో మీలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతే.. యూ విల్ విన్.

'రివ్యూ' రాయడమే

ఓడిపోతున్నామంటే గెలవడానికి ప్రయత్నిస్తున్నట్టే. ఎప్పటికైనా గెలవాలంటే? ఎందుకు ఓడిపోతున్నామో తెలుసుకోవాలి. ఉదాహరణకు చదువుకి తగిన ఉద్యోగం చేయాలనేది మీ కోరిక. ఇంటర్వ్యూల్లో పదే పదే ఫెయిల్ అవుతున్నారంటే.. ఎక్కడో మీరు పసిగట్టలేని లోపం మిమ్మల్ని ఇంటర్వ్యూ గేటు దాటనివ్వడం లేదు. అప్పుడు నిత్యం మీరు ఫార్వర్డ్ చేసే రెజ్యూమ్‌తో పాటు 'సెల్ఫ్ రెజ్యూమ్' క్రియేట్ చేసుకోండి. అది మీ సినిమాకి మీరు రాసుకునే రివ్యూ అన్నమాట. నిజాయితీగా రాస్తే లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయ్. ఒకవేళ మీ సెల్ఫ్ రెజ్యూమ్‌లో మీకు తప్పులు దొరకకుంటే.. అమ్మకో.. నాన్నకో ఫార్వర్డ్ చేయండి. లేదంటే.. మీ ప్రియ మిత్రులకు పంపండి. సూచనలు కోరండి.

ఉదుకురకానికి గుండెపోటా?



యువత చాలావరకు ఎక్కువసేపు కూర్చొని ఉండే ఉద్యోగాలు చేస్తున్నది. అయితే ఎక్కువ సేపు కూర్చుని ఉండే యువతను వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు 9 గంటలకు పైగా కూర్చుండే ఉద్యోగం గనుక చేస్తే తప్పనిసరిగా కొన్ని అలవాట్లు చేసుకోవాలని చెప్తున్నారు.

ఇటీవల నార్వేజియన్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో కూర్చుని 9 గంటలు పనిచేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరు కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రోజుకు తొమ్మిది గంటలు పనిచేసే 36 వేల మంది యువతపై అధ్యయనం చేశారు. వీరిలో శారీరక శ్రమ చేయని వారి గుండె పనితీరు మందగించిందని పేర్కొన్నారు. ఎక్కువ సేపు కూర్చొని ఉండేవారు కచ్చితంగా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

వాట్సాప్ థీమ్ మార్చుకోవచ్చు



రోజురోజుకూ కొత్త అప్‌డేట్స్‌తో యూజర్లను మరింత మెప్పిస్తున్నది వాట్సాప్. తాజాగా మరో సరికొత్త అప్‌డేట్ ఇవ్వనుంది. గ్రీన్ కలర్‌లో ఎప్పుడూ కనిపించే వాట్సాప్ కలర్‌ను ఈ ఫీచర్‌తో మార్చుకోవచ్చు.

ఇన్నాళ్లు వాట్సాప్‌లో వాల్‌పేపర్ మాత్రమే మార్చుకునే సదుపాయం ఉంది. దానికి బదులు ఇప్పుడు థీమ్ కూడా మార్చుకోవచ్చు. వాల్ పేపర్ మార్చుకుంటే చాటింగ్ డిస్‌ప్లే స్క్రీన్ మాత్రమే కనిపిస్తుంది. దీని కోసం ఫొటో అయినా కలర్ బ్యాక్‌గ్రౌండ్ అయినా పెట్టుకోవచ్చు.

ఇప్పుడు థీమ్ చేంజ్ వస్తే థీమ్‌ను బట్టి ఐకాన్‌లలోనూ మార్పును గమనించవచ్చు. అంతేకాదు, దీంతోపాటు వాట్సాప్ స్టిక్కర్లను యాప్‌లోనే ఉండేలా.. అంటే ఈమోజీలలాగే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే టెస్ట్ వెర్షన్‌లా గ్రీన్ కలర్ థీమ్‌ను విడుదల చేసింది వాట్సాప్.

స్పందనను బట్టి ఆండ్రాయిడ్ వెర్షన్లలోనూ అందించేందుకు కృషి చేస్తున్నది. సోషల్‌మీడియాకు అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలనే ఉద్దేశంతో ఇలా థీమ్స్ మార్చుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వాట్సాప్ వెల్లడించింది.